# విశ్వాసం యొక్క శక్తి

(మొదటి మరియు రెండు భాగములు యిమిడి యున్నవి)

(అది) కొండలను పెకలింపగలది. 1 కొరింథీ. 13 : 2



విశ్వాసమనునది
నిరీక్షింపబడు వాటి యొక్క
నిజస్వరూపము హెబ్రీ. 11 : 1

రచయిత :
బ్రదర్. జి. దావీదు రాజు

# 7. అగ్ని బలమును చల్లార్చిన విశ్వాసం

షద్రకు, మేషాకు, అబేద్నెగోయు అనువారి విశ్వాసం - (దానియేలు 3:16-28)

ఏ వ్యక్తిలో భయములు, సందేహములు, లేకుండునో ఆ వ్యక్తిలో దేవునికియిష్టమైన మంచి విశ్వాసం వున్నది. షద్రకు, మేషాకు, అబేద్నెగోయు అనువారిలో భయం, సందేహం, అనుమానములు లేవు. బలమైనట్టియు స్థిరమైన కదల్చబడని విశ్వాసం వారిలో ఏలుబడిచేయుచున్నది. ఒకవైపు వారి కన్నుల ఎదుట భయంగొలిపే భయంకరమైన అగ్నిజ్వాలలు ఎగయుచున్నవి. మరియొక ప్రక్క రాజు కోపం వారిమీద మండుచున్నది. మరియొక ప్రక్క మిగిలిన అధికారులు అందరూ ఆ విగ్రహమునకు నమస్కరించుచున్నారు. అయితే వీరు తమ మనస్సులో ఆ భయమును, కలవరములను కలిగించు దృశ్యములను చూచియు వాటిని ఏమాత్రం ధ్యానించలేదు. మరియు వాటిని గూర్చి అసలు పట్టించుకోలేదు. అగ్ని బలముగాని, రాజుయొక్క ఆజ్ఞనుగాని మిగిలినవారిని గూర్చి అనగా అందరూ నమస్కరించుటను గూర్చి మనస్సులోనికి రానివ్వలేదు. వారి మనస్సులో ఒకే ఒక్క బలమైన విశ్వాసపు కోట వున్నది. అది బహుబలమైనది, స్థిరమైనది. వారు ఆ విశ్వాసపు కోటలో వున్నారు కనుక వీరి మనస్సులో వున్న విశ్వాసపుకోటను రాజుగాని, సాతానుగాని, అగ్నిబలముగాని ఏమియు చేయలేకపోయెను. అంటే వారి విశ్వాసం మేలిమి బంగారముగా వున్నది. అది భయం, అనుమానం, సందేహం పాపం అను కల్తీ లేని స్వచ్ఛమైన విశ్వాసం. ఆ ముగ్గురూ మా దేవుడు ఈ అగ్నిగుండం నుండి రక్షించుటకు సమర్థుడు అని దేవునిని సంతోషింపచేసే విశ్వాసపు మాటలు పలుకుచున్నారు. ఒకవేళ రక్షింపకపోయిననూ రాజా నీవు నిలువ బెట్టించిన విగ్రహమునకు